తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
హైదరాబాద్ - రంగారెడ్డి
మేడ్చల్ మల్కాజిగిరి వికారాబాద్
బుధవారం
28 మే 2026
పేజీలు : 08

గత నెల 26న అక్రమ భవనమని సీజ్ చేసిన బిల్డింగ్

తాజా అదే భవనానికి సీజ్ తొలగించిన దృశ్యం




# సర్కిల్ 36కు అక్రమాల డీ'సీ'జ్




## చర్యలు చేపట్టని డిప్యూటీ కమిషనర్

### విచ్చలవిడిగా నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు



సెక్షన్ ఆఫీసర్ సాయి కిరణ్



జూబ్లీహిల్స్ సర్కిల్ ఇన్చార్జి ఏసీపీ సురేష్

- సీజ్ చేసిన భవనానికి మళ్లీ 'ఓపెన్' సిగ్నల్
- సెటిల్మెంట్ చేసుకున్న ఇన్‌చార్జి ఏసీపీ, సెక్షన్ అధికారి
- యజమానులతో ప్రైవేటు వ్యక్తి మధ్యన రహస్య ఒప్పందం!
- జూబ్లీహిల్స్‌లో టౌన్ ప్లానింగ్ అధికారుల అవినీతికి అడ్డేదీ..?




**ఖైరతాబాద్, మే 05 (జనంసాక్షి) :** గ్రేటర్ హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలో జూబ్లీహిల్స్ సర్కిల్-36కు 'అక్రమాల' డీ'సీ'జ్ పట్టుకుంది. ఈ వ్యవహారం రోజురోజుకూ మరింత ఘాటుగా మారుతోంది. నిబంధనలు చట్టాలన్నీ పక్కనపెట్టి నిర్మాణాలు సాగుతుండగా వాటిపై చర్యలు తీసుకోవాల్సిన అధికారులే ఇప్పుడు అనుమానాల వలయంలో చిక్కుకోవడం అంతు చిక్కని ప్రశ్నగా మారింది.

ఇటీవల టౌన్ ప్లానింగ్ అధికారులు ఒక అక్రమ నిర్మాణాన్ని గుర్తించి సీజ్ చేశారు. ఈ చర్యను ఇంచార్జ్ ఏసీపీ సురేష్, సెక్షన్ ఆఫీసర్ సాయి కిరణ్ పర్యవేక్షణలో అమలు చేసినట్లు తెలిసింది. సీజ్ చేయడం ద్వారా అధికారుల చర్యలకు కొంత మేర ప్రశంసలు లభించాయి. అయితే, ఈ చర్య ఎక్కువ కాలం నిలవలేదు. సీజ్ ఎత్తివేతల దందా కొనసాగింది. ఈ నేపథ్యంలో జూబ్లీహిల్స్ సర్కిల్-36లో మరోసారి వివాదాస్పద పరిణామాలు చోటుచేసుకుంటున్నాయి. అక్రమ నిర్మాణాలపై సీజ్‌లు విధించి, కొన్ని రోజులకే అవే సీజ్‌లను ఎత్తివేస్తున్నారనే ఆరోపణలు స్థానికంగా తీవ్ర చర్చకుదారితీస్తున్నాయి. ప్రత్యేకంగా సర్కిల్-36 టౌన్ ప్లానింగ్ ఇంచార్జ్ ఏసీపీ సురేష్, సెక్షన్ ఆఫీసర్ సాయికిరణ్ పేర్లు ఈ వ్యవహారంలో బలంగా వినిపిస్తున్నాయి. అక్రమ నిర్మాణాన్ని గుర్తించి సీజ్ చేసిన అధికారులు, అదే భవనాన్ని మళ్లీతెరిపించేందుకు సహకరించారనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఈ ప్రక్రియలో భారీగా డబ్బులు చేతులు మారుతున్నాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. అయితే.. 'జనంసాక్షి' పత్రికలో పతాక శీర్షికన అక్రమ భవనాల గురించి వెలుగులోకి తీసుకురాగా.. ఇన్చార్జి ఏసీపీ, సెక్షన్ అధికారులు సదరు అక్రమ భవనాలను గుర్తించి సీజ్ చేశారు. కొద్దిరోజుల తర్వాత ఏదైతే భవనాలను సీజ్ చేశారో ఆ భవన యజమానులను పిలిపించుకుని ఒక ప్రైవేటు వ్యక్తి ద్వారా రహస్య ఒప్పందం కుదుర్చుకున్నారు. అందుకు వారిమధ్య భారీ సెటిల్మెంట్ జరిగినట్టు తెలిసింది.

### ప్రతినిత్యం ఆరోపణలు

జూబ్లీహిల్స్ వంటి ప్రాధాన్యత గల ప్రాంతంలో ఇలాంటి ఘటనలు పునరావృతం కావడం నగర పాలనపై నమ్మకాన్ని దెబ్బతీస్తోంది. కొన్ని రోజుల వ్యవధిలోనే, శనివారం రోజున అదే భవనం సీజ్‌ను యథేచ్ఛగా తొలగించి తిరిగి పనులు ప్రారంభించడం సంచలనం రేపుతోంది. స్థానిక వర్గాల నుంచి వస్తున్న సమాచారం ప్రకారం, ఈ సీజ్ తొలగింపులో టౌన్ ప్లానింగ్ అధికారులే కీలక పాత్ర పోషించినట్లు గుసగుసలు వినిపిస్తున్నాయి. లక్షల్లో ముడుపులు తీసుకొని, అక్రమ నిర్మాణానికి మళ్లీ మార్గం సుగమం చేశారని తెలుస్తోంది. సాధారణ ప్రజలు చిన్న చిన్న అనుమతుల కోసం కార్యాలయాల చుట్టూ తిరుగుతుంటే, మరోవైపు పెద్దఎత్తున అక్రమ నిర్మాణాలు అధికారుల సహకారంతోనే కొనసాగుతున్నాయనే భావన బలపడుతోంది. మొదట అక్రమ నిర్మాణంపై చర్యలు తీసుకున్నట్లు చూపించి, తర్వాత యాజమాన్యంతో లోపకారి ఒప్పందాలు చేసుకుని సీజ్‌ను తొలగించడం ఒక విధానంగా మారిందని స్థానికులు అంటున్నారు.ఈ ఘటనపై సంబంధిత డిప్యూటీ కమిషనర్ తక్షణమే దృష్టి సారించి, పూర్తి స్థాయి విచారణ జరిపి నిజానిజాలు వెలికితీయాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

### సెలవులో ఇన్‌చార్జి ఏసీపీ..!

ఈ స్థాయిలో ఆరోపణలు వస్తున్నప్పటికీ, సంబంధిత డిప్యూటీ కమిషనర్ ఇప్పటీవరకు బాధ్యులపై ఎలాంటి స్పష్టమైన చర్యలు తీసుకోకపోవడం మరింత అనుమానాలకు తావిస్తోంది. ఫిర్యాదులు, సమాచారం ఉన్నప్పటికీ విచారణలో ఆలస్యం ఎందుకు జరుగుతోంది? బాధ్యులపై చర్యలు ఎందుకు కనిపించడం లేదు? అనే ప్రశ్నలు ప్రజల్లో తీవ్ర అసంతృప్తిని కలిగిస్తున్నాయి. ఈ వ్యవహారంపై స్వతంత్రంగా, పారదర్శకంగా విచారణ జరిపి, సీజ్ ఎత్తివేతల వెనుక ఉన్న నిజాలు బయటపెట్టాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ఎవరైనా అధికారులు లేదా మధ్యవర్తులు అక్రమాలకు పాల్పడితే, వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. ప్రస్తుతానికి జూబ్లీహిల్స్ సర్కిల్ 36 ఇన్చార్జి ఏసీపీ సురేష్ నాలుగు రోజుల లీవుపైన వెళ్లడం గమనార్హం.

## అంబర్పేట్ ఆవాసాలలోన బడిబాట కార్యక్రమం

**అంబర్పేట్ ఏప్రిల్ 5 ( జనం సాక్షి)** అంబర్పేట్ లోని పోలీస్ లైన్ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థుల నమోదు పెంపుకై మంగళవారం బడిబాట కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రాథమిక పాఠశాల ఎల్ ఎఫ్ ఎల్ ప్రధానోపాధ్యాయులు పోలిరెడ్డి మాట్లాడుతూ పాఠశాలలో అన్ని మౌలిక వసతులు ఉన్నాయని, సు శిక్ష తులైన ఉపాధ్యాయులు నాణ్యమైన విద్యను అందిస్తారని, ప్రైవేటు పాఠశాలలకు దీటుగా విద్యను అందిస్తామని అన్నారు. పాఠశాల ప్రారంభమైన రోజు విద్యార్థులకు నోట్ బుక్స్ టెక్స్ట్ బుక్స్ రెండు జతల యూనిఫాం అందించబోతున్నామన్నారు. ఈ విద్యా సంవత్సరం నుండి ఉదయం విద్యార్థులకు అల్పాహారం ప్రభుత్వం అందించబోతుందని అన్నారు. బడిఈడు పిల్లలందరినీ బడిలో చేర్పించాలని తల్లిదండ్రులను కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## కొత్తదనానికి ధరి నియో ఫాట్ బరి




**అంబర్పేట్ ఏప్రిల్ 5( జనం సాక్షి)** హెయిర్ ట్రాన్స్ ప్లాంట్, స్కిన్ ,లేజర్ ,కాస్మటాలజీ ,సెంటర్లో అధునాతన యంత్రాలతో వైద్య చికిత్సలు రాష్ట్ర ప్రజలకు అందుబాటులో ఉన్నాయని హిమాయత్ నగర్ ఎక్స్ రోడ్ లోని నియో ఫాట్ బరి సంస్థల జనరల్ మేనేజర్ గ్లోరీ అన్నారు. ఆధునిక సాంకేతిక పరికరాలతో కొత్త తరానికి నాంది పలుకుతున్నామన్నారు.వైద్య చికిత్స మరింత సులభతరం చేసి తక్కువ ధరలకే అన్ని ట్రీట్మెంట్లను అందిస్తున్నామని,టెక్నాలజీని ఎప్పటికప్పుడు అందుబాటులో ఉంచుతున్నామన్నారు. అనుభవజ్ఞులైన డాక్టర్ల చేత మంచి ట్రీట్మెంట్ జరుగుతుందని తెలిపారు.

## శాంతియుతంగా పండుగలు జరుపుకోవాలి
## అల్వాల్ పీస్ కమిటీ సమావేశంలో సీఐ ప్రశాంత్



**అల్వాల్, మే 5(జనంసాక్షి):** బక్రీద్ పండుగను అందరూ ఐకమత్యంతో, శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని అల్వాల్ సీఐ ప్రశాంత్ కోరారు. మంగళవారం అల్వాల్ పోలీస్ స్టేషన్ ఆవరణలో పోలీసుల ఆధ్వర్యంలో నిర్వహించిన పీస్ కమిటీ సమావేశానికి అల్వాల్ డిప్యూటీ కమిషనర్ భోగేశ్వరులు, మత పెద్దలు, స్థానిక ప్రముఖులు హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ, ఉత్సవాల సమయంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా సమస్యలను ముందస్తుగా పరిష్కరించుకోవడానికి ఈ సమావేశాలు దోహదపడతాయని పేర్కొన్నారు. అనంతరం డీసీ భోగేశ్వరులు మాట్లాడుతూ, పండుగ వేళ భక్తులకు అవసరమైన సదుపాయాలను కల్పించాల్సిన బాధ్యత జీహెచ్ఎంసీపై ఉందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో డీఐ వీరబాబు, అడ్మిన్ ఎస్సై తరుణ్, ఎస్సైలు రాఘవేంద్ర రెడ్డి, దేవేందర్, మల్లేష్, తులసి రామ్, గీతతో పాటు పలువురు మత పెద్దలు పాల్గొన్నారు.

## 99 రోజుల కార్యక్రమం అమలుపై ప్రత్యేక దృష్టి



**శంకర్ పల్లి, మే5 (జనం సాక్షి)** మండల పరిషత్తు కార్యాలయంలో మంగళవారం ఎంపీడీవో వెంకయ్య అధ్యక్షతన వారాపు సమీక్ష సమావేశం నిర్వహించగా...మండలంలోని అభివృద్ధి కార్యక్రమాల పురోగతిని సమీక్షిస్తూ,ముఖ్యమైన అంశాలపై దిశానిర్దేశం చేయబడింది.99 రోజుల కార్యక్రమం,డిమాండ్ రిజిస్టర్, కొత్త పనులు పనుల గడువులను నమోదు సక్రమంగా నిర్వహించాలని ఆదేశించారు.మరియు శానిటేషన్, త్రాగునీటి సమస్య తలెత్తకుండా చూడాలని షెడ్యూల్స్, ఎన్.ఎం.ఎం.ఎస్ పూర్తి చేయాలని,ఉపాధి హామీ పని స్థలాలలో త్రాగునీరు,మెడికల్ కిట్, ఓఆర్ఎస్ వంటి ప్రాథమిక సౌకర్యాలు తప్పనిసరిగా కనిపించాలని స్పష్టం చేశారు.ఈ సమావేశంలో ఎం పీ ఓ గిరిరాజ్,ఏ పి ఓ లు,పంచాయతీ కార్యదర్శులు,క్షేత్ర సహాయకులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ లక్ష్మీనరసింహ స్వామి ఆలయంలో 25వ వార్షికోత్సవ వేడుకలు



**ఉప్పల్ మే 05 ( జనం సాక్షి ):** చిలుకనగర్ డివిజన్ పరిధిలోని రాజరాజేశ్వర నగర్ కాలనీలో ఉన్న శ్రీ విజయ గణపతి సమేత శ్రీ లక్ష్మీనరసింహ స్వామి ఆలయంలో 25వ వార్షికోత్సవ వేడుకలు భక్తి శ్రద్ధలతో అట్టహాసంగా నిర్వహించబడ్డాయి. శ్రీశ్రీశ్రీ జగద్గురు శంకరాచార్య హంపి విరూపాక్ష విద్యారణ్య పీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ విద్యారణ్య స్వామి వారి ఆశీస్సులతో, సహస్రాధిక ఆలయ ప్రతిష్టాకర్త మరియు తిరుమల తిరుపతి దేవస్థానముల వేద పండితులు బ్రహ్మశ్రీ జక్కి కృష్ణావధాని గారి ఆధ్వర్యంలో ఈ వేడుకలు జరిగాయి. ఈ మహోత్సవానికి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి గారు ముఖ్య అతిథిగా హాజరై స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి ఆశీస్సులు పొందారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణం పుష్పాలంకరణలతో అద్భుతంగా అలంకరించబడింది. ఉదయం నుంచే వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య గణపతి హోమం, లక్ష్మీనరసింహ స్వామి అభిషేకం, అర్చనలు ఘనంగా నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలను పంపిణీ చేశారు. ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ, “ఆలయాలు మన సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకలు. ఇలాంటి వార్షికోత్సవాలు ప్రజల్లో ఆధ్యాత్మిక చైతన్యాన్ని పెంపొందిస్తాయి. సమాజంలో ఐక్యత, సౌహార్దతను బలపరచడంలో ఈ వేడుకలు కీలక పాత్ర పోషిస్తాయి” అని తెలిపారు. ఆలయ అభివృద్ధికి అవసరమైన సహాయ సహకారాలను అందించేందుకు తాను ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు ప్రవీణ్ ముదిరాజ్, గుడి మధుసుదన్ రెడ్డి, మాజీ అధ్యక్షుడు పల్లె నర్సింగ్ రావు, మహంకాళి నర్సింహా, కొండల్ రెడ్డి సత్యగౌడ్, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

### సీతాఫల్మండి ప్రభుత్వ పాఠశాల, కళాశాలల భవన నిర్మాణాలకు

## తక్షణమే నిధులు విడుదల చేయాలి

### ఆదం సంతోష్ కుమార్



**సికింద్రాబాద్ (జనంసాక్షి):** సీతాఫల్ మండి లోని ప్రభుత్వ పాఠశాల, జూనియర్, డిగ్రీ కళాశాల నూతన భవన నిర్మాణాలకు మంజూరైన రూ,30 కోట్ల నిధులను తక్షణమే విడుదల చేయాలని సికింద్రాబాద్ అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ ఆదం సంతోష్ కుమార్, టీడీపీ ఇంచార్జ్ మల్లారం శ్రీనివాస్ కుమార్ విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు పలు పార్టీల నాయకులు మంగళవారం ఆదం సంతోష్ కుమార్ ఆధ్వర్యంలో హైదరాబాద్ జిల్లా కలెక్టర్ ప్రియాంక ను కలిసి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... సీతాఫల్మండి ప్రభుత్వ పాఠశాల, జూనియర్, డిగ్రీ కళాశాల విద్యార్థులకు భవనాలు లేకపోవడంతో ఇతర ప్రభుత్వ కళాశాలలో జాయిన్ అయి అనేక ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం అధునాతన హంగులతో నిర్మిస్తామని చెప్పి, ఉన్న వాటిని కూల్చి వేసి విద్యార్థులను ఆగం చేశారని గుర్తు చేశారు. తక్షణమే భవన నిర్మాణాలకు మంజూరైన నిధులను విడుదల చేసి యుద్ధప్రాతిపదికన పనులను పూర్తి చేసి విద్యార్థులకు అందుబాటులోకి తీసుకురావాలని కోరారు. తార్నాక డివిజన్ పరిధిలో ఉన్న విజయ డైరీ ప్రభుత్వ పాఠశాలకు శాశ్వత భవనం ఏర్పాటు చేసి విద్యార్థులకు మంచి భవిష్యత్తు కల్పించాలన్నారు. మంత్రి పొన్నం ప్రభాకర్ దృష్టికి కూడా ఈ సమస్య తీసుకెళ్ళమని చెప్పారు. జిల్లా కలెక్టర్ పాఠశాలల పరిస్థితిని ప్రత్యక్షంగా పరిశీలించి నివేదిక సమర్పరించాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. కలెక్టర్ ను కలిసిన వారిలో సిపిఐ కార్యదర్శి కాశీపల్లి శ్రీనివాస్, బి ఎస్ పి ఇంచార్జ్ నర్సింగ్ రావు, సి పిఎం అజయ్ బాబు, అనీల్, కొమరెల్లిబాబు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజారోగ్య రక్షణకు దోమలపై ప్రత్యేక ఆపరేషన్



**ఉప్పల్ మే 05 ( జనం సాక్షి ):** ఎంఎంసీ పరిధిలో ప్రజారోగ్యాన్ని ప్రధాన లక్ష్యంగా తీసుకుని దోమల నిర్మూలనకు అధికారులు ప్రత్యేక ఆపరేషన్‌ను ప్రారంభించారు. ఇటీవలి కాలంలో దోమల పెరుగుదల అధికమవుతున్న నేపథ్యంలో ఉప్పల్ -- రామంతాపూర్ చెరువు, దేవేందర్ నగర్ నాలా పరిసర ప్రాంతాల్లో క్షేత్రస్థాయిలో పరిశీలనలు నిర్వహిస్తూ పరిస్థితులను సమీక్షించారు.దోమల వ్యాప్తి కారణంగా వ్యాధులు పెరిగే అవకాశాలను దృష్టిలో ఉంచుకుని అధికారులు అప్రమత్తమయ్యారు. ముఖ్యంగా నిల్వ నీరు ఉన్న ప్రదేశాలు, మురుగు కాలువలు, చెత్త పేరుకుపోయిన ప్రాంతాలను గుర్తించి వాటి నివారణకు తక్షణ చర్యలు చేపట్టాలని సంబంధిత సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు.ప్రజారోగ్య రక్షణలో భాగంగా స్థానికంగా పేరుకుపోయిన మురుగు నీరు, చెత్తను తొలగిస్తూ శుభ్రత కార్యక్రమాలను వేగవంతం చేశారు. దోమల పెరుగుదలకు కారణమయ్యే నీటి నిల్వలను పూర్తిగా తొలగించేందుకు ప్రత్యేక బృందాలు పనిచేస్తున్నాయి. అదేవిధంగా, కాలువల శు భ్రపరిచే పనులు, ఫాగింగ్, యాంటీ-లార్వా మందుల పిచికారీ వంటి చర్యలు ముమ్మరంగా కొనసాగుతున్నాయి.ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ, “పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ద్వారా దోమల వ్యాప్తిని చాలా వరకు నియంత్రించవచ్చు. ప్రజలు కూడా బాధ్యతగా వ్యవహరించి తమ ఇళ్ల చుట్టుపక్కల నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలి” అని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంఎంసీ కమిషనర్, స్థానిక ప్రజాప్రతినిధులు, మున్సిపల్ అధికారులు, సానిటేషన్ సిబ్బంది, ఆరోగ్య విభాగం అధికారులు పాల్గొని పనులను పరిశీలించారు.

## ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను సన్మానించిన సర్పంచ్ ఈదులకంటి నరేష్ గౌడ్



**ఇబ్రహీంపట్నం, మే 5(జనం సాక్షి )** ఇటీవలే విడుదలైన పదవ తరగతి ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన జడ్.పి.హెచ్.ఎస్ దండు మైలారం పాఠశాల విద్యార్థులను, ప్రధానోపాధ్యాయులు గోవర్ధన్ ,ఉపాధ్యాయులు వెంకటరమణ, శ్రీనివాస్, పూజరి రమేశ లను గ్రామ సర్పంచ్ ఈదులకంటి నరేష్ గౌడ్ ఆధ్వర్యంలో అత్యధిక మార్కులు సాధించిన పాఠశాల విద్యార్థులు విగ్నేష్ -544, ముస్కాన్ -544, అశ్విని 535, రాజేశ్వరి 533, నేత్ర 530, భావన 509, సాయి ప్రణీత్ 509, రుచిత 502, అలీమ్ 501ల తో పాటు పదవ తరగతిలో పాసైన విద్యార్థులను సన్మానించారు. భవిష్యత్తులో ఉన్నత చదువులు చదివి గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని అన్నారు. పాఠశాల అభివృద్ధికి తమ సహాయ సహకారాలు అందిస్తామని అన్నారు.ఈ కార్యక్రమం లో పాఠశాల విద్యాకమిటి చేర్మెన్ శోభ, విద్యార్థులు తల్లితండ్రులు పాల్గొన్నారు.

# రాజేంద్రనగర్‌లో ఘనంగా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ జన్మదిన వేడుకలు





రాజేంద్రనగర్,మే5(జనంసాక్షి) రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ జన్మదిన వేడుకలు తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ సమక్షంలో నియోజకవర్గంలోని శంషాబాద్, బండ్లగూడ జాగీర్, మణికొండ, నార్సింగి సర్కిల్ ప్రాంతాల ప్రజాప్రతినిధులు, నాయకులు, అభిమానుల నడుమ ఆయన నివాసంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా గుడిమల్కాపూర్ ఏఎంసీ చైర్మన్ తలారి మల్లేష్ ముదిరాజ్, శంషాబాద్ మాజీ జెడ్పిటిసి నీరటి తన్వీరాజ్ ముదిరాజ్, పాల్మాకుల్ సర్పంచ్ కొట్యారి వెంకటేష్ గౌడ్, నర్కుడ గ్రామ సర్పంచ్ గడ్డం శేఖర్ యాదవ్, నేత మనోజ్ కుమార్, మాజీ ఏఎంసీ డి. వెంకటేష్ గౌడ్, సీనియర్ నాయకులు కే. చంద్ర రెడ్డి, మాజీ సర్పంచ్ దండు ఇస్తారీ, మాజీ కౌన్సిలర్లు తదితరులు ఎమ్మెల్యే నివాసానికి చేరుకొని పుష్పగుచ్ఛాలు, చిరు కానుకలు అందించి శుభాకాంక్షలు తెలిపారు.గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని బండ్లగూడ జాగీర్‌లో మాజీ డిప్యూటీ మేయర్ పూలపల్లి రాజేందర్ రెడ్డి ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించగా, పెద్ద సంఖ్యలో దాతలు రక్తదానం చేసి సేవాభావాన్ని చాటుకున్నారు. రక్తదాతలకు ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ హరికృష్ణ రెడ్డి, రవికాంత్ రెడ్డి, పాశం కుమార్ యాదవ్, దశరథ్ తదితరులు పాల్గొన్నారు. అత్తాపూర్‌లో మిద్దెల సురేందర్ రెడ్డి, సురేష్ రెడ్డి ఎమ్మెల్యేను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. మైలార్ దేవ్ పల్లి డివిజన్‌లో ప్రకాష్ అన్న సేవా సమితి అధ్యక్షుడు రాము గౌడ్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున సేవా కార్యక్రమాలు నిర్వహించారు. వాసవీ కన్యకా పరమేశ్వరి ఆలయం చైర్మన్ సోమ శ్రీనివాస్ గుప్తా ఆధ్వర్యంలో ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ఎమ్మెల్యేకు ఆశీస్సులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రేమ్ గౌడ్, సంకురి



జయప్రకాశ్, గట్టయ్య, ఆర్య అర్థం లక్ష్మయ్య గుప్తా తదితరులు పాల్గొన్నారు. మణికొండలో మాజీ ఫ్లోర్ లీడర్, మాజీ కౌన్సిలర్ కే. రామకృష్ణారెడ్డి, నార్సింగి ఏఎంసీ డైరెక్టర్ ఏర్పుల కుమార్ ఎమ్మెల్యేను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. శంషాబాద్ మాజీ చైర్‌పర్సన్ సుష్మ మహేందర్ రెడ్డి దంపతులు కూడా పుష్పగుచ్ఛం అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

# వర్షాకాలం సన్నద్ధత

## ఉప్పల్ సర్కిల్‌లో నాలాల పూడికతీత పనులు వేగవంతం

**ఉప్పల్ మే 05 ( జనం సాక్షి ):** రాబోయే వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని జీహెచ్ఎంసీ ఆధ్వర్యంలో ఉప్పల్ సర్కిల్ పరిధిలో విస్తృత స్థాయిలో ముందస్తు చర్యలు చేపట్టారు. ఉప్పల్, చిల్కానగర్, హబ్సిగూడ, రామంతపూర్ ప్రాంతాల్లో నాలాల పూడికతీత పనులను అధికారులు వేగవంతం చేస్తూ వరద ముప్పును తగ్గించే దిశగా చర్యలు కొనసాగిస్తున్నారు. ప్రత్యేకంగా లోతట్టు ప్రాంతాలపై దృష్టి సారించిన అధికారులు, రామంతపూర్ పెద్ద చెరువు పరిసరాలు, మోడ్రన్ బేకరీ ప్రాంతం, చిల్కానగర్ కళ్యాణ్‌పురి వంటి ప్రాంతాల్లో వర్షపు నీరు నిల్వ ఉండకుండా ముందస్తు చర్యలు తీసుకుంటున్నారు. కాలువల్లో పేరుకుపోయిన మట్టి, చెత్తను తొలగిస్తూ నీటి ప్రవాహం సాఫీగా ఉండేలా పనులు నిర్వహిస్తున్నారు.ఈ పనుల కోసం సుమారు రూ. 1.04 కోట్ల నిధులను కేటాయించి ప్రత్యేక బృందాలతో నిరంతరం పర్యవేక్షణ కొనసాగిస్తున్నారు. వర్షాలు ప్రారంభమయ్యేలోపు అన్ని కీలక ప్రాంతాల్లో పనులు పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకుని అధికారులు కృషి చేస్తున్నారు.అధికారులు పేర్కొన్నదాని ప్రకారం, ఈ చర్యల ద్వారా వర్షాకాలంలో నీటి నిల్వలు, వరద సమస్యలను గణనీయంగా తగ్గించవచ్చని భావిస్తున్నారు. ప్రజలు కూడా తమ పరిసరాల్లో చెత్త వేయకుండా, కాలువలను మూసివేయకుండా సహకరించాలని సూచించారు.మున్సిపల్ అధికారులు, ఇంజనీరింగ్ సిబ్బంది సమన్వయంతో ఈ పనులు కొనసాగుతుండగా, ఆరోగ్యకరమైన మరియు వరదలేని నగర నిర్మాణం దిశగా చర్యలు చేపడుతున్నారు.

# ముగిసిన జనాభా గణన శిక్షణ కార్యక్రమం



**తాండూరు మే 5(జనంసాక్షి)** తాండూర్ మున్సిపాలిటీలో జనాభా గణన శిక్షణ కార్యక్రమం మంగళవారం ముగిసింది. ఈ కార్యక్రమానికి జిల్లా సెన్సెస్ అదనపు అధికారి రవీందర్ రావు,జిల్లా టెక్నికల్ అధికారి జంగయ్య , మున్సిపల్ చైర్ పర్సన్ నీరజ , కమిషనర్ మధుసూదన్ రెడ్డి, మేనేజర్ నరేందర్ రెడ్డి, మాస్టర్ ట్రైనర్లు హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు సెన్సెస్ అధికారి రవీందర్ రావు మాట్లాడుతూ శిక్షణలో నేర్చుకున్నటువంటి అంశాలన్నింటినీ ఫీల్డ్ లో ఉపయోగించుకోవాలని సూచించారు. ఈసారి జనాభా గణన డిజిటల్ పద్ధతిన చేయడం జరుగుతుందని, ఇచ్చినటువంటి యాప్ ద్వారా తప్పులు లేకుండా జాగ్రత్తగా చేయాలని చెప్పారు. మ్యాపుల ద్వారా ఏరియాను ఏనుమారిటర్స్ గుర్తించి తమ కేటాయించిన ఏరియాలో చేయాలని చెప్పారు. మున్సిపల్ చైర్ పర్సన్ నీరజ మాట్లాడుతూ జిల్లాలోని తాండూర్ ని ముందంజలో ఉండేలా చూడాలని కోరారు. భవిష్యత్తులో అభివృద్ధికి జనాభాగణన ఎంత ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎనమా రైటర్లకు, సూపర్వైజర్లకు అపాయింట్మెంట్ ఆర్డర్స్ ను అందజేయడం జరిగింది.

# ప్రభుత్వ సంక్షేమ పథకాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

## రాష్ట్ర రైతు కమిషన్ చైర్మన్ కోదండ రెడ్డి



**యాచారం, మే 5(జనం సాక్షి )** ప్రభుత్వం వ్యవసాయ రంగంలో ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని తెలంగాణ రాష్ట్ర రైతు కమిషన్ చైర్మన్ ముది రెడ్డి కోదండ రెడ్డి అన్నారు. మంగళవారం యాచారం మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో రైతు వారోత్సవాలు 99 రోజుల ప్రజా ప్రణాళికలో భాగంగా ఉద్యాన పట్టు పరిశ్రమ ఆధ్వర్యంలో రైతులకు అవగాహన సదస్సులు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఉద్యాన పంటల సాగు, ఆయిల్ ఫామ్ సాగు విస్తీర్ణం పెంపుదల ప్రత్యామ్నాయ పంటలపై రైతులకు అవగాహన కల్పించారు. రైతులు తక్కువ నీటితో అధిక దిగుబడును ఇచ్చే పంటలను సాగు చేసుకోవాలన్నారు. వ్యవసాయ రంగంలో ఎప్పటికప్పుడు వస్తున్న మార్పులకు అనుగుణంగా సాగు విధానం అలవాటు చేసుకోవాలన్నారు. డ్రిప్ సిస్టం ద్వారా తక్కువ నీటితో పంటలు పండించుకోవడానికి వీలుంటుందని తెలిపారు. రసాయన ఎరువులకు బదులుగా రైతులు సేంద్రియ ఎరువుల వాడకం పెంచి నేల సామర్థ్యాన్ని పెంచుకోవాలన్నారు. వ్యవసాయంలో మేలు రకమైన విత్తనాలను ఎంపిక చేసుకోవాలని వ్యవసాయ అధికారుల సూచనలు సలహాలు పాటిస్తే మంచి ఫలితాలు వస్తాయని అన్నారు. ఈ విషయాన్ని రైతులందరూ అర్థం చేసుకోవాలని కోరారు. రైతు బజార్లో దళారుల బెడదను అరికట్టకపోతే అధికారులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రభుత్వ పథకాల ప్రదర్శన చేసి అభ్యుదయ రైతులకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు కొత్తగా కూరగాయల వెరైటీస్ ని వీడియో ద్వారా ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో రైతు కమిషన్ సెక్రెటరీ గోపాల్, ఆర్డిఓ అనంతరెడ్డి, డైరెక్టర్ ఆఫ్ హార్టికల్చర్ సరోజినీ దేవి,శాస్త్రవేత్తలు నిఖిల్, శ్రీకృష్ణ, అసిస్టెంట్ ప్రొఫెసర్ నాగరాజు, డాక్టర్ ప్రవళిక, డీఏవో ఉషారాణి, డి హెచ్ ఎస్ ఓ కే సురేష్, డి ఎఫ్ ఓ పూర్ణిమ, ఏ డి ఏ సుజాత, ఏ డి హెచ్ ఆర్ ఐ, ఎంపీడీవోలు రాధారాణి, విజయలక్ష్మి,తాసిల్దార్ అయ్యప్ప, వ్యవసాయ అధికారి రవినాథ్ ,వివిధ గ్రామాలకు చెందిన సర్పంచులు అధికారులు తదితరులు పాల్గొన్నారు,

# రేపు జరగబోయే అప్పాయిపల్లి (ఏరన్ పల్లి)

# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహావిష్కరణ




**కొడంగల్, మే 05(జనం సాక్షి) :** మే 6న జరగబోయే డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహావిష్కరణ సభను విజయవంతం చేయాలని విగ్రహ ఆవిష్కరణ కమిటీ పిలుపునివ్వడం జరిగింది. ఈ సందర్భంగా అధ్యక్ష,ప్రధాన కార్యదర్శి, కోశాధికారి ఏరన్ పల్లి శ్రీనివాస్,గోకుల్ సింగ్, మ్యాతరి సంగప్ప మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి ముఖ్య భక్తుగా ఉస్మానియా యూనివర్సిటీ, ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ చింతకింది కాసిం సార్ గారు, స్వర్గీయ సాయి చాంద్ సతీమణి మాజీ గిడ్డంగుల శాఖ కార్పొరేషన్ చైర్మన్ రజిని సాయి చంద్, కవి, గాయకులు రేలారే ప్రసాద్ మరియు సాయి చంద్ కళాబృందం హాజరవుతున్నారు కాబట్టి ఈ ప్రాంతంలో ఉన్న అంబేద్కర్ వాదులు, యువజన సంఘాలు,మేధావులు, ప్రజాసంఘాలు, రాజకీయ నాయకులు, మహిళా సంఘాలు కుల, మతాలకు అతీతంగా పెద్ద ఎత్తున హాజరుకావాలని పిలుపునివ్వడం జరిగింది.

# గోరక్ష చట్టాల కఠిన అమలుకు విహెచ్‌పీ డీసీపీకి వినతిపత్రం



**రాజేంద్రనగర్,మే5(జనంసాక్షి)** తెలంగాణలో గోరక్ష చట్టాలను పకడ్బందీగా అమలు చేయాలంటూ విశ్వహిందూ పరిషత్ గోరక్ష విభాగం ఆర్యనగర్ జిల్లా నాయకులు రాజేంద్రనగర్ డీసీపీ ఎస్. శ్రీనివాస్, అదనపు డీసీపీ, ఏసీపీతో పాటు అత్తాపూర్, రాజేంద్రనగర్, మైలార్దేవ్‌పల్లి సీఐలకు ఈ వినతి అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రాష్ట్రంలో అమల్లో ఉన్న గోవధ నిషేధ చట్టాన్ని కఠినంగా అమలు చేయాలని, గోవుల అక్రమ రవాణాను అడ్డుకునేందుకు ప్రత్యేక చెక్‌పోస్టులు ఏర్పాటు చేయాలని కోరారు. గోవధకు పాల్పడేవారిపై, అక్రమంగా తరలించే వారిపై నాన్-బెయిలబుల్ కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. గోవును హిందువుల ఆరాధ్యంగా భావిస్తారని, వాటి రక్షణ బాధ్యత ప్రభుత్వం మరియు పోలీసు యంత్రాంగంపై ఉందని పేర్కొన్నారు. 1977 నాటి గోరక్ష చట్టాలను రాజ్యాంగబద్ధంగా వెంటనే అమలు చేయాలని కూడా వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు దీపక్ యాదవ్, గోరక్ష ప్రముఖ్ కె. శ్రీకాంత్, బజరంగ్ దళ్ కో-కన్వీనర్ కార్తీక్‌తో పాటు మైలార్ దేవ్ పల్లి డివిజన్ 2వ అధ్యక్షుడు సూరెడ్డి వినయ్ రెడ్డి, సందీప్, ఉజ్వల్, శరణ్, ప్రేమ్, నాని, సమా రాహుల్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ఓట్ల అవకతవకలు జరగకుండా ప్రతి నాయకుడు, కార్యకర్త అప్రమత్తతతో పనిచేయాలి

## ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ, పార్లమెంట్ ఇంచార్జ్



**నిజాంపేట్ మే 5( జనం సాక్షి)** ఈనెల 11వ తేదీ నుంచి కేంద్ర ఎన్నికల సంఘం ఆధ్వర్యంలో ప్రారంభం కానున్న స్పెషల్ ఎంటెన్సీ ఇన్సెంటివ్ రివిజన్ కార్యక్రమంపై బిఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఆదేశాల మేరకు మంగళవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ సర్కిల్ పరిధి గండిమైసమ్మ లోని బిఆర్ఎస్ జిల్లా పార్టీ కార్యాలయంలో నిర్వహించిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ పై అవగాహన సమావేశశీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ , ఎమ్మెల్సీ శంభీ పూర్ రాజు, పార్లమెంట్ ఇంచార్జ్ రాగిడి లక్ష్మారెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై నియోజకవర్గానికి చెందిన అన్ని డివిజన్లలోని మాజీ ప్రజాప్రతినిధులు, సీనియర్ నాయకులు, పార్టీ అధ్యక్షులు, అనుబంధ సంఘాల సభ్యులకు సర్ కార్యక్రమ నిర్వహణ, జాగ్రత్తలు సభ్యత్వ నమోదు, నూతన కమిటీల ఏర్పాటుపై దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (సర్) పేరుతో కేంద్ర ఎన్నికల సంఘం నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో ముఖ్యంగా 2002 సంవత్సరం జనాభా లెక్కల ప్రాతిపదికన నిర్వహించనున్నారు. 2002 జనాభా లెక్కల ప్రకారం ఎంతమంది ఓటర్లు ఉన్నారు, వారి కుటుంబ సభ్యుల వివరాలను సేకరించి ప్రస్తుతం ఉన్న ఓట్లతో పాటు నూతన ఓటర్లను కూడా నమోదు చేయనున్నారు.కాబట్టి ఈ సర్ కార్యక్రమంలో ప్రతి బూత్ స్థాయి ఏజెంటు బూత్ స్థాయి అధికారులతో సమన్వయం చేసుకుంటూ ప్రతి ఓటరును కాపాడుకుంటూ ఓట్లను తొలగించకుండా అప్రమత్తంగా ఉండేలా ప్రతి నాయకుడు, కార్యకర్త పనిచేయాలి. అదేవిధంగా దొంగ ఓట్లు నమోదు కాకుండా నాయకులు, బూత్ స్థాయి ఏజెంట్లు అప్రమత్తతో వ్యవహరించాలి. సర్ కార్యక్రమ నిర్వహణపై త్వరలోనే డివిజన్ల వారీగా మరోమారు ప్రత్యేక సమావేశం నిర్వహిస్తాం. సభ్యత్వ నమోదు కార్యక్రమం. పార్టీకి కార్యకర్తలే బలమని, బిఆర్ఎస్ పార్టీ పట్ల రాష్ట్రంలో రోజు రోజుకు పెరుగుతున్న ఆదరణను దృష్టిలో ఉంచుకొని త్వరలోనే సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టనున్నామని తెలిపారు. సభ్యత్వ నమోదు కార్యక్రమం అనేది రానున్న రోజుల్లో చాలా క్రియాశీలకంగా వ్యవహరించే అంశమని, సభ్యత్వ నమోదులో పార్టీ పట్ల నాయకులకు ఉన్న నిబద్ధతను తెలియజేస్తుంది.సభ్యత్వ నమోదు కార్యక్రమం ద్వారా పార్టీని మరింత బలోపేతం చేసే విధంగా ప్రతి నాయకుడు, కార్యకర్త పనిచేయాలన్నారు. త్వరలోనే నూతన కమిటీల ఏర్పాటు బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రకటించిన విధంగా రాష్ట్ర కమిటీ మినహా అన్నీ కమిటీలు రద్దయ్యాయని, త్వరలోనే పార్టీలో క్రియాశీలకంగా పనిచేస్తున్న ప్రతీ నాయకులు, కార్యకర్తకు సముచిత స్థానం కల్పించేలా నూతన కమిటీలను ఏర్పాటు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, మున్సిపల్,డివిజన్,వార్డు అధ్యక్షులు, సీనియర్ నాయకులు, మహిళా నాయకురాళ్ళు, యువజన విభాగం నాయకులు - సభ్యులు, పార్టీ వివిధ అనుబంధ సంఘాల నాయకులు - సభ్యులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి

### శరగడం నర్సింగరావుకి శ్రామిక శక్తి అవార్డుతో సత్కారం



**నిజాంపేట్ ఏప్రిల్ 5( జనం సాక్షి)** టిపిసిసి రాష్ట్ర కార్యదర్శి శరగడం నర్సింగరావు కి శ్రామిక శక్తి అవార్డు లభించిన సందర్భంగా ఆయన కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కొలను హనుమంత్ రెడ్డిని మంగళవారం బాచుపల్లి లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కొలన్ హనుమంత్ రెడ్డి శరగడం నర్సింగరావు ని శాలువాతో సత్కరించి శ్రమశక్తి అవార్డు జ్ఞాపికను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం శరగడం నర్సింగరావు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, టీపీసీసీ లేబర్ సెల్ చైర్మన్ ఆర్. ప్రకాష్ గౌడ్ కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హనుమంత్ రెడ్డి కి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వ్యర్థాల బహిరంగ వేలంకు రూ.15 లక్షలు



**తాండూరు మే 5( జనంసాక్షి)** తాండూర్ మున్సిపల్ కార్యాలయ ఆవరణలో మంగళవారం రెండవసారి నిర్వహించినచికెన్, మటన్, ఫిష్ వ్యర్థాల బహిరంగ వేలం నిర్వహించారు. ఈ బహిరంగ వేలంలో రూ. 15 లక్షలు ఫైనల్ వాటాగా వాడడం జరిగింది. ఈ పాటలో తాండూర్ ప్రాంతానికి చెందిన కైఫ్ రియాన్ అత్యధికంగా రూ. 15 లక్షలకు పాట పడి వేలాన్ని దక్కించుకున్నారు. కైఫ్ రియాన్, ఏజాజ్ ల మధ్యన పోటాపోటీగా వేలంపాట కొనసాగింది. ఈ వేలంపాట కార్యక్రమంలో చైర్ పర్సన్ నీరజ, మున్సిపల్ కమిషనర్ పి మధుసూదన్ రెడ్డి, మేనేజర్ నరేందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు. ఏడు రోజుల్లోపు నిబంధన మేరకు డబ్బులు చెల్లించాలని లేనిచో వేలం రద్దు చేయబడుతుందని కమిషనర్ వివరించారు.

### కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులుగా రోయ్యల నాగు

# నూతన మండల అధ్యక్షుల నియామకం







**తాండూరు మే 5(జనంసాక్షి)** తాండూరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీలో సంస్థాగత నియామకాల ప్రక్రియ పూర్తయింది.పట్టణం తోపాటు నియోజకవర్గ పరిధిలోని మండలాల కమిటీలకు నూతన అధ్యక్షులను నియమిస్తూ తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టీపీసీసీ) అధ్యక్షులు బి. మహేష్ కుమార్ గౌడ్ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. వికారాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు ధారా సింగ్ జాదవ్ పంపిన ప్రతిపాదనలను పరిశీలించిన అనంతరం, అధిష్టానం ఈ మేరకు ఆమోదం తెలిపింది. తాండూరు పట్టణ అధ్యక్షులుగా రొయ్యల నాగరాజ్, తాండూరు మండల అధ్యక్షులు గా రాజ్ కుమార్ మైల్వార్, బషీరాబాద్ మండల అధ్యక్షులు గాపాట్లోళ్ల రాజవర్ధన్ రెడ్డి, పెద్దేముల్ మండల అధ్యక్షులు గా పి. మహిపాల్ రెడ్డి, యాలాల మండల అధ్యక్షులు గా కుర్వ మహిపాల్ అధ్యక్షులుగా నియమితులైయ్యారు. నూతన అధ్యక్షులు తక్షణమే బాధ్యతలు స్వీకరించి, క్షేత్రస్థాయి నుంచి పార్టీని పటిష్టం చేయాలని మహేష్ కుమార్ గౌడ్ ఆదేశించారు. ప్రతి కార్యకర్తను కలుపుకొని పోతూ, ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో కీలక పాత్ర పోషించాలని ఆయన సూచించారు. పార్టీ కోసం కష్టపడి పనిచేసే వారికే పదవులు దక్కుతాయని ఈ నియామకాల ద్వారా స్పష్టమైంది. ఈ ప్రకటనతో నియోజకవర్గంలోని కాంగ్రెస్ నేతలలో నూచన ఉత్సాహం నెలకొంది.

## 20న హైటెక్ సిటీలో అంతర్జాతీయ సదస్సు

### బ్రోచర్ విడుదల చేసిన నిమ్స్ డైరెక్టర్ నగరి బీరప్ప



**ఖైరతాబాద్, మే 05 (జనం సాక్షి) :** నగరంలో పర్యావరణ అనుకూల ఆరోగ్య సేవలపై అవగాహ న పెంపు లక్ష్యంగా హెచ్ఇఎల్ పీ(హెల్త్, ఎన్విరా న్మెంట్ లీడర్షిప్ ప్లాట్ఫారం) ఆధ్వర్యంలో అంతర్జా తీయ హెల్త్, ఎన్విరాన్‌మెంట్ లీడర్‌షిప్ కాన్ఫరెన్స్ జూన్ 20న హైటెక్ సిటీ లోని యశోదా హాస్పిట ల్స్‌లో నిర్వహించనున్నారు. ఈ సదస్సుకు సంబం ధించిన బ్రోచర్‌ను మంగళవారంనిమ్స్ డైరెక్టర్ ప్రొఫెసర్ నగరి బీరప్పతో విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో హెచ్ఇఎల్ పీ సౌత్ ఇండియా ప్రెసి డెంట్ డా. లింగయ్య, తెలంగాణ చాప్టర్ ప్రెసిడెంట్ డా.మార్త రమేష్, హెచ్ఇఎల్ పీ కార్యనిర్వహక సభ్యులు మరియు నిమ్స్ ఎంహెచ్ఎం విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**ఇబ్రహీంపట్నం, మే 5(జనం సాక్షి )** పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు ఇబ్రహీంపట్నం మండల పరిధిలోని రాయపోల్ గ్రామం, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి విద్యను అభ్యసించిన 2012 - 2013 బ్యాచ్ కి చెందిన విద్యార్థులు ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలోని జెఆర్ఎం రిసార్ట్ లో అందరు కలుసుకొని, అలనాటి స్కూల్ మధుర జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. వారు ఎంతో సరదాగా, ఆప్యాయంగా ఆనందంగా గడిపారు. అలాగే విద్యార్థులు అందరూ కలిసి తమకు చదువు చెప్పిన ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## నవోదయకు ఎంపికైన ఆర్యన్



**యాచారం, మే5:(జనం సాక్షి )** జవహర్ లాల్ నవోదయ విద్యాలయానికి మండల పరిధిలోని మేడిపల్లి గ్రామానికి చెందిన మడ్డి ఆర్యన్ అనే విద్యార్థి ఎన్నికయ్యారు. నవోదయ విద్యాలయ సమితి రెండో విడత ఫలితాలను మంగళవారం విడుదల చేసింది. రెండో విడత ఎంపికలో భాగంగా ఆర్యన్ నవోదయ పాఠశాలకు ఎంపిక కావడంతో కుటుంబ సభ్యులు, గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. జిల్లా నవోదయ పాఠశాలకు ఆరవ తరగతి ప్రవేశానికి ఎంపికైన ఆర్యన్ పలువురు అభినందించారు.

## మృతుల కుటుంబాలకు ఆర్థిక సాయం

### ఎన్నికల్లో ఇచ్చిన హామీ నిలబెట్టుకున్న సర్పంచ్ మాధవి రాంరెడ్డి



**చేవెళ్ల, మే 05 (జనంసాక్షి)** చేవెళ్ల మండల పరిధి రేగడిఘనాపూర్ గ్రామ సర్పంచ్, జిల్లా సర్పంచ్‌ల సంఘం మహిళా అధ్యక్షురాలు తిప్పని మాధవి రాంరెడ్డి గత పంచాయతీ ఎన్నికల్లో ఇచ్చిన హామీని నిలబెట్టుకున్నారు. గ్రామంలో పేదలు ఆకస్మికంగా మరణిస్తే వారి కుటుంబాలకు అండగా నిలుస్తూ రూ. 11 వేల ఆర్థిక సాయం అందిస్తామని అప్పట్లో హామీ ఇచ్చారు. ఇటీవల గ్రామానికి చెందిన వడ్డె రామచంద్రయ్య, బేగరి నర్సింలు మృతి చెందగా, మంగళవారం సర్పంచ్ మాధవి రాంరెడ్డి ఉప సర్పంచ్, వార్డు సభ్యులతో కలిసి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం బాధిత కుటుంబాలకు వేర్వేరుగా చెరో రూ.11 వేల ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. గ్రామ ప్రజల సంక్షేమం తనకు మొదటి ప్రాధాన్యత అని, ఇలాంటి కష్టకాలాల్లో బాధిత కుటుంబాలకు అండగా ఉండటం తన బాధ్యతగా భావిస్తున్నట్లు తెలిపారు.

## కౌకుంట్లలో చలివేంద్రం ఏర్పాటు



**చేవెళ్ల, మే 05 (జనంసాక్షి)** మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే పట్లోళ్ల సబితా ఇంద్రా రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని మంగళవారం చేవెళ్ల మండల పరిధి కౌకుంట్ల గ్రామంలో సర్పంచ్ బార్లపల్లి మల్లారెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని స్థానికులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. ప్రజా సేవనే లక్ష్యంగా ముందుకు సాగుతున్న మాజీ సబితా ఇంద్రా రెడ్డి మార్గంలోనే సేవా కార్యక్రమాలు నిర్వహించడం తమ బాధ్యతగా భావిస్తున్నామని తెలిపారు. ఆమెకు ప్రజల పట్ల ఉన్న నిబద్ధత అందరికీ ఆదర్శమని కొనియాడారు. వేసవి తీవ్రతను దృష్టిలో ఉంచుకుని ప్రజలకు తాగునీటి సౌకర్యం కల్పించడం ఎంతో అవసరమన్నారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

### ప్రతిభావంతులైన నిరుపేద విద్యార్థులకు
## ఉన్నత విద్యకు అండగా ఉంటాం

### బిజెపి జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు ఏనుగు రాజిరెడ్డి



**కాప్రా, మే 5, ( జనం సాక్షి )** : ప్రతిభావంతులైన విద్యార్థులు ఆర్థిక స్తోమత లేక విద్యను మధ్యలో ఆపకుండా తమ వంతు సహకారం ఉన్నత విద్యకు అందజేస్తామని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా బిజెపి కిషన్ మోర్చా అధ్యక్షులు ఏనుగు రాజిరెడ్డి పేర్కొన్నారు. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా నిరుపేద కుటుంబానికి రాంపల్లి గ్రామానికి చెందిన ఓరగంటి బాలరాజు, స్వాతి దంపతుల కుమార్తె ఓరగంటి యామిని రాంపల్లి జిల్లా పరిషత్ పాఠశాలలో చదువుతూ పదవ తరగతిలో 530 మార్కులు సాధించి కీసర మండలంలో మొదటి ర్యాంక్ సాధించడం గర్వకారణం. ఈ సందర్భంగా మేడ్చల్ మల్లికాయిగిరి జిల్లా కాప్రా సర్కిల్ పరిధిలోని డాక్టర్ ఎస్ రావు నగర్ ప్రాంతంలో విద్యార్థితో పాటు తల్లిదండ్రులను సన్మానించి వారికి ఆర్థిక సహాయాన్ని అందజేశారుఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో మేడ్చల్ రూరల్ జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు ఏనుగు రాజిరెడ్డి యామినిని సన్మానించారు. ఆమె విద్యాభ్యాసాన్ని ప్రోత్సహిస్తూ ఇంటర్ కాలేజ్‌కు సంబంధించిన పూర్తి ఫీజును తానే భరిస్తానని తల్లిదండ్రులకు హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా రాజిరెడ్డి మాట్లాడుతూ, యామిని చదువుకు తాను పూర్తిగా బాధ్యత తీసుకుంటానని, ఆమె ఉన్నత హోదాను సాధించే వరకు అండగా నిలుస్తానని తెలిపారు. యామిని భవిష్యత్తులో ప్రభుత్వ ఉద్యోగం సాధించి, రాంపల్లి గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నాగారం డివిజన్ బీజేపీ అధ్యక్షులు కొండబోయిన నాగరాజు యాదవ్ , ఉపాధ్యక్షులు రామారం గిరి గౌడ్ తదితరులు పాల్గొన్నారు. నిరుపేద విద్యార్థులను ఆదుకొని ఉన్నత చదువులకు సహకరిస్తున్న ఏనుగు రాజిరెడ్డి లాంటివారి సేవలు మర్చిపోలేని లబ్ధిదారులతోపాటు స్థానికులు కొనియాడారు.

## శివాలయానికి 55వేల రూపాయలు విరాళం



**మొయినాబాద్, మే 05, జనంసాక్షి:** మండల పరిధిలోని చాకలిగూడ గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న శివాలయం టెంపుల్ మన మండల్ బి ఆర్ ఎస్ పార్టీ యూత్ కోశాధికారి మరియు కేతిరెడ్డిపల్లి గ్రామపంచాయతీ 10 వార్డ్ సభ్యుడు రేనట్ల సుధాకర్ గౌడ్ బ్రదర్స మాధవ్ గౌడ్ శ్రీకాంత్ గౌడ్ తండ్రి రేనట్ల సంగమయాగౌడ్ గారి చేతుల మీదుగా 55000 వేల రూపాయలు విరాళంగా అందజేశారు ఈ పుణ్య కార్యక్రమము లో ఆలయ కమిటీ సభ్యులు =. రాజు గౌడ్ కావాలి వెంకటేష్ పెద్దబాయి లక్ష్మయ్య కావాలి రమేష్ దగ్గుల కుమార్ కమ్మేట చిన్న మల్లేష్ కమ్మేట కుమార్ ఆర్ రజనీకాంత్ గౌడ్ ఆర్ శ్రీనివాస్ గౌడ్ కావలి రవి మరియు గ్రామ పెద్దలు మాజీ వార్డ్ మెంబర్స్ కావలి చంద్రయ్య కమ్మేట మల్లేష్ ఆర్ పెంటయ్య గౌడ్ ఆర్ దర్శన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## 163 జాతీయ రహదారిపై
## ధర్నా చేసిన 50 మంది వ్యక్తులపై కేసు నమోదు

**చేవెళ్ల, మే 05 (జనంసాక్షి)** జాతీయ రహదారి 163 పై బైఠాయించి వాహనదారుల రాకపోకలకు అడ్డంకి కలిగించిన 50 మంది వ్యక్తులపై కేసు నమోదు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఆదివారం నాడు మల్లారెడ్డి గూడ గేటుకు సమీపంలో జరిగిన రోడ్డు యాక్సిడెంట్ లో చనిపోయిన దివాకర్ రెడ్డికి న్యాయం చేయాలంటూ మృతునికి సంబంధించిన గ్రామస్తులు, బంధువులు కలిసి చేవెళ్ల పోలీస్ స్టేషన్ ముందర జాతీయ రహదారి 163 మీద కూర్చొని జాతీయ రహదారిపై వచ్చి పోయే వాహనదారులకు అడ్డంకి కలిగించినందుకు గాను పలు సెక్షన్ల కింద చేవెళ్ల పోలీసు వారు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినారు.

## సబితా ఇంద్రారెడ్డి జన్మదినంతో సేవా కార్యక్రమాలు



**రాజేంద్రనగర్,మే5(జనంసాక్షి)** రాజేంద్రనగర్ నియోజకవర్గంలో మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని బీఆర్ఎస్ నాయకులు విభిన్న సేవా కార్యక్రమాలు నిర్వహించారు. కాటేదాన్ డివిజన్ అధ్యక్షుడు ఎస్. వెంకటేష్, మైలార్దేవ్‌పల్లి డివిజన్ అధ్యక్షుడు గుమ్మడి కుమార్ ఆధ్వర్యంలో నిలోఫర్ ఆసుపత్రిలో రోగులకు పాలు, పండ్లు, బ్రెడ్ పంపిణీ చేశారు. అదేవిధంగా డివిజన్‌లోని పలు కాలనీల్లో కేక్ కటింగ్, అన్నదాన కార్యక్రమాలు నిర్వహించి ఆమెకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్. వెంకటేష్ మాట్లాడుతూ సబితా ఇంద్రారెడ్డి ప్రజాసేవను కొనియాడుతూ, ఆమె ఎల్లప్పుడూ పేద, బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేస్తున్న నాయకురాలని అన్నారు. ప్రస్తుత రాజకీయ పరిస్థితుల్లో పార్టీ కార్యకర్తలకు అండగా నిలుస్తూ ముందుకు నడిపిస్తున్నారని పేర్కొన్నారు. ఆమె ఆయురారోగ్యాలతో మరెన్నో జన్మదినాలు జరుపుకోవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు డి. రమేష్ ముదిరాజ్, ఎస్. వెంకటేష్, గుమ్మడి కుమార్, రాజేష్ యాదవ్, రాము యాదవ్, కొంపల్లి జగదీష్, బాల్‌రాజ్ యాదవ్, రామకృష్ణ, చిన్నం ప్రవీణ్ కుమార్, చ. నరేష్, పి. శేఖర్, బి. నరేష్, బొడ్డు సాయి కుమార్, సరిత మహేష్, మల్లేష్, గోపాల్ నాయక్, అనిల్, ప్రదీప్, నాని, అశోక్ కుమార్, రిషి, సాయి, గిర్నీ రాజు తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ విగ్రహావిష్కరణను జయప్రదం చేయండి

**కొడంగల్, మే 05 (జనం సాక్షి):** నేడు ఎర్రన్ పల్లి గ్రామంలో జరిగే డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహావిష్కరణ ను జయప్రదం చేయాలని ప్రజాసంఘాల నాయకులు పిలుపునిచ్చారు. మంగళవారం కొడంగల్ లో అంబేద్కర్ సంఘం నియోజకవర్గ అధ్యక్షుడు యు.రమేష్ బాబు, బిసి సంఘం అధ్యక్షుడు భీమరాజు, డివిఎంసి మెంబర్ కె.దస్తప్ప లు మాట్లాడుతూ,నియోజకవర్గ పరిధిలోని అన్ని గ్రామాల నుంచి ప్రజాసంఘాల నాయకులు, అంబేద్కర్ సంఘాల నాయకులు,అంబేద్కర్ ఐడియాలజిస్టు లు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో సాయిలు తదితరులు పాల్గొన్నారు.



## 8న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కొడంగల్ రాక



**కొడంగల్ ,మే 05 (జనం సాక్షి):** ఈ నెల 8 వ తేదీన రాష్ట్ర ముఖ్య మంత్రి గారు గౌరవ ఏనుముల రేవంత్ రెడ్డి గారు కొడంగల్ కు రానున్న నేపథ్యంలో జిల్లా కలెక్టర్లు దీపక్ తివారి, ప్రియాంక, జిల్లా ఎస్ పి స్నేహ మెహర, కాడ అభివృద్ధి అధికారి వెంకట్ రెడ్డి, జిల్లా అధికారులతో కలిసి ఏర్పాట్ల ను పరిశీలించిన సిఎంఓ ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ రాజు మంగళవారం జిల్లా అధికారులతో కలిసి ఏర్పాట్ల ను పరిశీలించారు.శ్రీ లక్ష్మి వెంకటేశ్వర స్వామి ఆలయ పునర్ నిర్మాణానికి భూమి పూజ మరియు బహిరంగ సభ ఏర్పాట్ల ను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు.

## ఉప్పల్‌లో ఆకస్మిక తనిఖీలు

# ప్రజల సమస్యలపై కమిషనర్ ప్రత్యేక దృష్టి

**ఉప్పల్ మే 05 ( జనం సాక్షి ):** ఉప్పల్ ప్రాంతంలో మౌలిక వసతుల మెరుగుదల, పారిశుద్ధ్య నిర్వహణ, ప్రజలకు అందుతున్న సేవలపై సమగ్ర అవగాహన కోసం ఎంఎంసీ కమిషనర్ ఆకస్మికంగా క్షేత్రస్థాయిలో తనిఖీలు నిర్వహించారు. స్థానికంగా పెండింగ్‌లో ఉన్న సమస్యలను ప్రత్యక్షంగా పరిశీలిస్తూ, అధికారుల పనితీరును సమీక్షించారు. కమిషనర్ సిబ్బందితో కలిసి ప్రాంతాలను సందర్శిస్తూ రోడ్ల పరిస్థితి, డ్రైనేజ్ వ్యవస్థ, చెత్త సేకరణ, పారిశుద్ధ్య నిర్వహణ వంటి అంశాలను సమగ్రంగా పరిశీలించారు. ఎక్కడైనా లోపాలు కనిపించిన చోట వెంటనే చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ముఖ్యంగా కాలువల్లో పేరుకుపోయిన మురుగు, చెత్త తొలగింపుపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. ప్రజలతో నేరుగా మాట్లాడిన కమిషనర్, వారి సమస్యలు, ఫిర్యాదులను వినిపించుకుని త్వరితగతిన పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. నీటి నిల్వలు, దోమల సమస్య, చెత్త నిర్వహణలో ఉన్న లోపాలు వంటి అంశాలపై ప్రజలు వ్యక్తం చేసిన ఆందోళనలను గమనించి, వాటిపై తక్షణ చర్యలు తీసుకోవాలని తెలిపారు. "ప్రజలకు స్వచ్ఛమైన, ఆరోగ్యకరమైన వాతావరణం కల్పించడం మున్సిపల్ యంత్రాంగం ప్రధాన బాధ్యత. ఎక్కడైనా నిర్లక్ష్యం చోటుచేసుకుంటే కఠిన చర్యలు తప్పవు" అని కమిషనర్ హెచ్చరించారు. పారిశుద్ధ్య పనుల్లో నాణ్యత ఉండేలా పర్యవేక్షణ పెంచాలని, చెత్త సేకరణ సమయానికి జరిగేలా చూడాలని స్పష్టం చేశారు.అదేవిధంగా, నగర సౌందర్యాన్ని పెంపొందించేందుకు రోడ్ల



పక్కన మొక్కలు నాటడం, పచ్చదనం పెంచడం, ప్రజలకు సౌకర్యవంతమైన వాతావరణం కల్పించడం వంటి అంశాలపై కూడా దృష్టి సారించాలని సూచించారు. పబ్లిక్ ప్రదేశాల్లో పరిశుభ్రత పాటించడంలో ప్రజలు కూడా భాగస్వామ్యం కావాలని కోరారు. ఉప్పల్ ప్రాంతాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దే లక్ష్యంతో అధికారులు సమన్వయంతో పనిచేయాలని కమిషనర్ తెలిపారు. సమస్యల పరిష్కారంలో ఆలస్యం లేకుండా, ప్రతి అంశాన్ని క్షేత్రస్థాయిలో పర్యవేక్షిస్తూ వేగంగా అమలు చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, ఇంజనీరింగ్ విభాగం సిబ్బంది, సానిటేషన్ కార్మికులు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొని కమిషనర్‌కు సహకరించారు.

# ఆశా వర్కర్ల సమస్యలకు పరిష్కారం ఎప్పుడు ?

**శేరిలింగంపల్లి, మే 05 (జనంసాక్షి) :** ప్రజల ఆరోగ్యం విషయంలో అత్యంత క్రియాశీల పాత్ర పోషిస్తూ ఇటు సమాజానికి, అటు ప్రభుత్వానికి వారధిగా నిలుస్తున్న ఆశా వర్కర్ల సమస్యల పరిష్కారం విషయంలో ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తుందని, ఇది సభ్య సమాజానికి సిగ్గుచేటని శేరిలింగంపల్లి సిఐటియు మండిపడింది. ఈ క్రమంలో శేర్లింగంపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అధికారికి పలు డిమాండ్లతో కూడిన మెమోరాండంలో శేరిలింగంపల్లి సిఐటియు కార్యదర్శి కొంగరి కృష్ణ నేతృత్వంలో మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో కృష్ణ మాట్లాడుతూ ఆశా వర్కర్లు అంటేనే ఆరోగ్య కార్యకర్తలు, భవిష్యత్ సమాజ నిర్మాతలుగా కృష్ణ పేర్కొన్నారు. ప్రతి కుటుంబంతో వారు మమేకమవుతూ వారి ఆరోగ్యం కోసం సలహాలు సూచనలు చేస్తూనే మరోవైపు సామాజిక రుగ్మతలు, ప్రజల ఆరోగ్య అవసరాలు, ఇతర విలువైన సమాచారాలను అందజేస్తూ ప్రభుత్వానికి వారధిగా నిలుస్తున్న ఆశా వర్కర్ల విషయంలో ప్రభుత్వం ఎందుకు మొండి వైఖరిని అవలంబిస్తుందో రాష్ట్ర ప్రజలకు సమాధానం చెప్పాల్సిన అవసరం ఉందని ఆయన డిమాండ్ చేశారు. ఆశ వర్కర్లకు ఏప్రిల్, మే నెల కు సంబంధించిన పారితోషకం ఇప్పటివరకు అందలేదంటే అది ఎంత



దిక్కుమాలిన చర్యనో ఊహించవచ్చని, ప్రతిరోజు వారికి కేటాయించిన ప్రాంతాలలో ప్రజల ఆరోగ్యం కోసం ఆరాటపడే ఆశ వర్కర్లను చిన్న చూపు చూడడం సబబు కాదని వారికి వేతనాలను చెల్లిస్తూనే కనీస వేతనంగా ప్రభుత్వం ప్రకటించిన18 వేల రూపాయల గౌరవ వేతనాన్ని అందించాలని ఈ సందర్భంగా వైద్య ఆరోగ్య అధికారిని కోరారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్ల సంఘం ప్రతినిధులు నీరజ, వనజ, హేమలత, సుజాత, ఎండి సల్మా, మంజుల, నాగలక్ష్మి, భారతీ తదితరులు పాల్గొన్నారు.

## అలియాబాద్ రైతు వేదికలో ఉద్యాన పంటల సాగుపై రైతులకు అవగాహన

**శామీర్ పేట్, మే 5(జనం సాక్షి )** అలియాబాద్ రైతు వేదికలో నియోజకవర్గ స్థాయి రైతు సదస్సు ను జిల్లా ఉద్యాన మరియు పట్టు పరిశ్రమల అధికారి బి. శ్రీధర్ ఆధ్వర్యంలో నిర్వ హించారు.ఈ సదస్సులో పంట మార్పిడి, ఉద్యాన పంటల సాగు విస్తరణ, సూక్ష్మ సేద్యం, సమీకృత వ్యవసాయ విధానాలు పై రైతులకు అవగాహన కల్పించారు. డ్రిప్, స్ప్రింక్లర్ పరికరాలపై ప్రభుత్వం అందిస్తున్న 90% వరకు సబ్సిడీ, పాలీహౌస్, షేడ్ నెట్, ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటు, ప్రకృతి వ్యవ సాయం పై నిపుణులు వివరించారు. ఈ సందర్భంగా జిల్లా ఉద్యాన



అధికారి బి. శ్రీధర్ మాట్లాడుతూ..సంప్రదాయ పంటలతో పాటు కూరగాయలు, పండ్ల తోటల పెంపకం, పూల సాగు, ఔషధ మొక్కల సాగు ద్వారా రైతులు అధిక ఆదాయం పొందవచ్చు. వర్షాధార ప్రాంతాల్లో సూక్ష్మ సేద్యం తప్పనిసరి. రైతులందరూ ఉద్యాన శాఖ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.డాక్టర్ శైలజ, సంగీత లక్ష్మిలు తేనెటీగల పెంపకం వాటి ప్రాముఖ్యత గురించి వివరించారు. పంట మార్పిడి గురించి వివరిస్తూ ఉద్యాన పథకాలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు అనంతరం మున్సిపల్ చైర్మన్ అలియాబాద్ శిరీష, ఎంసి పల్లి చైర్మన్ జాం రవి లు మాట్లాడుతూ..రైతులు ఈ పథకాలను పొందా లని సూచించారు. రైతులు వ్యవసాయంలో ఆధునికతను అవలంబించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ నియోజకవర్గానికి చెందిన సుమారు 250 మంది రైతులు , ప్రజాప్రతి నిధులు, ఉద్యాన శాఖ సిబ్బంది పాల్గొన్నారు. రైతులకు ఉద్యాన పథకాల కరపత్రాలు, సబ్సిడీ వివరాలను అందజేశారు. అనంతరం రైతుల సందేహాలను నిపుణులు నివృత్తి చేశారు.ఈ కార్య క్రమంలో డాక్టర్ వి.మురళీ సీనియర్ సైంటిస్ట్, డి ఏ ఓ చంద్రకళ, హార్టికల్చర్ ఆఫీసర్ మేడ్చల్ వెంకట రమణ, హార్టికల్చర్ ఆఫీసర్ కీసర స్వప్నిక, హెచ్ ఈ ఓ సాగరిక మేడ్చల్, సంధ్య, ఏ ఓ శామీర్పేట్ రమేశ్ ఏఈవోలు రవి , సుధీర్ , కౌన్సిలర్లు,రైతులు పాల్గొనారు.

## శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయం వద్ద అన్న ప్రసాద వితరణ



**శామీర్ పేట, మే 5 (జనం సాక్షి )** శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయం వద్ద ఘనంగా అన్న ప్రసాద వితరణ చేపట్టారు. మండల కేంద్రం శామీర్ పేట లోని శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయం వద్ద మంగళ వారం అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయం వద్ద గౌడ్ సంఘం ఆధ్వర్యంలో అన్న దానం చేపట్టగా శామీర్ పేట కు చెందిన సందీప్ గౌడ్- పూజా దంపతులు వారి కుటుంబ సభ్యులు, బండి బాలరాజ్ గౌడ్- మహేశ్వరి దంపతులు వారి కుటుంబ సభ్యులు సహకారం అందించగా గౌరీ నేని పూర్ణ చందర్ రావు( భారత్ గ్యాస్ ఏజెన్సీ) వారి కుటుంబ సభ్యులు 50 కేజీల బియ్యం, కుత్బుల్లాపూర్ కు చెందిన మద్దెల రాము గౌడ్ వారి కుటుంబ సభ్యులు 25 కేజీల బియ్యం, రవికుమార్ ( ఆర్కె గార్మెంట్స్) వారి కుటుంబ సభ్యులు 25 కేజీల బియ్యం, ఎం రాజన్న వారి కుటుంబ సభ్యులు 25 కేజీల బియ్యం అన్నదానానికి అందజేశారు. ఎల్లమ్మ తల్లి ఆలయానికి విచ్చేసే భక్తులు, మాజీ ప్రజా ప్రతినిధులు, రాజీవ్ రహదారి పై వెళ్లే భక్తులు అన్న ప్రసాదం స్వీకరించారు.

## లో వోల్టేజ్ విద్యుత్ సమస్యను పరిష్కరించండి

# విద్యుత్ అధికారికి వినతి పత్రం

### 24వ వార్డ్ కౌన్సిలర్ పోలీస్ బాలకృష్ణారెడ్డి



**తాండూరు మే 5(జనంసాక్షి )** లో వోల్టేజ్ విద్యుత్ సమస్యను పరిష్కరించాలని 24వ వార్డ్ కౌన్సిలర్ పోలీస్ బాలకృష్ణారెడ్డి విజ్ఞప్తి చేశారు . మంగళవారం విద్యుత్ అధికారికి వినతి పత్రంఅందజేశారు. ఈ సందర్భంగా 24వ వార్డ్ కౌన్సిలర్ పోలీస్ బాలకృష్ణారెడ్డి మాట్లాడుతూఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి సాకారంతో తాండూరు పట్టణం 24వ వార్డులోని తుల్జా భవానీ దేవాలయం వద్ద కొత్త 63కేవి ట్రాన్స్‌ఫార్మర్ మంజూరు చేయాలని కోరారు. పట్టణంలోని వార్డ్ నంబర్ 24లోని ప్రజలు మరియు వినియోగదారులు ప్రస్తుతం ఉన్న ట్రాన్స్‌ఫార్మర్ గృహ మరియు నీటి సరఫరా కోసం వార్డ్ నంబర్ 24 వినియోగదారులకు సరిపోదని పేర్కొంటూ, తుల్జాభవాని ఆలయంలో కొత్త 63 కెవి ట్రాన్స్‌ఫార్మర్‌ను సంబంధిత సామగ్రితో పాటు మంజూరు చేయాలని కోరారు. సమస్యను పరిష్కరించడానికి 63కేవి ట్రాన్స్‌ఫార్మర్‌ను మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి కాలనీవాసులు తదితరులు ఉన్నారు.

# అవధాన రంగంలో సరికొత్త ధృవతార

### 16 ఏళ్ల ప్రాయంలోనే 'అష్టావధాన అష్టధృతి' దిగ్విజయవతం

**తాండూరు మే 5(జనంసాక్షి )** అవధాన కళలో అద్భుతం ఆవిష్కృతమైంది. కేవలం 16 ఏళ్ల వయసులో అసాధారణమైన ధారణా శక్తితో, అనన్యమైన పాండిత్యంతో మొట్టమొదటి సారిగా అష్టావధానం చేసి అందరినీ అబ్బురపరిచారు.తాండూరు పట్టణానికి చెందిన దీరజ్ సాయి అవధాని విజయవాడ ఇంద్రకీలాద్రి పై వేంచేసియున్న శ్రీ కనకదుర్గమ్మ వారి సన్నిధిలోఅష్టావధానం (పూరణ మరియు ధారణ). సమయం: 1 గంట 8 నిమిషాల 12 సెకన్లలో అవధానాన్ని పూర్తి చేసి రికార్డు సృష్టించారు. ప్రతిభకు గుర్తింపుగా "అష్టావధాన అష్టధృతి" అనే బిరుదు మరియు "అష్టావధాన స్మారక పత్రం" కైవసం చేసుకున్నారు.ఇంద్రకీలాద్రి దేవాలయ ప్రధాన పురోహితుల వారి శు భాశీస్సులతో, వారి అమృత హస్తాల మీదుగా ఈ ప్రతిష్టాత్మక పురస్కారాన్ని అందుకోవడం జరిగింది. పృచ్ఛకులు అడిగిన ప్రశ్నలకు చమత్కారంతో, పాండిత్యంతో సమాధానాలిస్తూ చూపరులను



మైమరిపించారు.దీంతో తాండూరు ప్రాంత ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

# మమతా బెనర్జీ అరాచక పాలనకు చరమగీతం

**బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి రాహుల్ సరిదేనా**



హైదరాబాద్ (జనంసాక్షి) : పశ్చిమ బెంగాల్ ఎన్నికలలో బిజెపి గెలుపు హర్షించదగ్గ విషయమని బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి రాహుల్ సరిదేనా అన్నారు. బీజేపీతోనే పశ్చిమ బెంగాల్ అభివృద్ధి చెందుతుందనే వాస్తవాన్ని అక్కడి ప్రజలు నమ్ముతున్నారని ఆయన తెలిపారు. మమతా బెనర్జీ యొక్క అవినీతి, అరాచకపాలనకు పశ్చిమ బెంగాల్ రాష్ట్ర ప్రజలు చరమగీతం పాడారని ఆయన వ్యాఖ్యానించారు. గత 15 సంవత్సరాల పాటు పశ్చిమ బెంగాల్ ను పరిపాలించిన మమత బెనర్జీ, ఈ ఎన్నికలలో పూర్తిగా ప్రజల విశ్వాసాన్ని కోల్పోయ్యారని రాహుల్ సరిదేనా వివరించారు. అస్సాంలో బిజెపి ఘనవిజయం సాధించడం , పుదుచ్చేరి మళ్ళీ ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి రావడం ఎంతో ఆనందించే విషయం అని ఆయన పేర్కొన్నారు. దేశంలో ప్రతిపక్ష పార్టీల ప్రభావం క్రమక్రమంగా తగ్గిపోతుందని ఆయన అన్నారు. పశ్చిమ బెంగాల్ స్ఫూర్తితో రాబోయే అసెంబ్లీ ఎన్నికలలో తెలంగాణ రాష్ట్రంలో కూడా అధికారంలోకి వస్తామని రాహుల్ సరిదేనా ఆశాభావం వ్యక్తం చేశారు.

# కార్పొరేట్ కామర్స్ కాలేజ్ విద్యార్థుల జి.టి.ఎన్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ పరిశ్రమ సందర్శన



హైదరాబాద్ (జనంసాక్షి) : కార్పొరేట్ కామర్స్ కాలేజ్ డిగ్రీ విద్యార్థులకు ఇటీవల హైదరాబాద్లోని జి.టి.ఎన్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ లో పరిశ్రమ సందర్శన నిర్వహించారు. ఈ సందర్శన ద్వారా విద్యార్థులకు పరిశ్రమ కార్యకలాపాలు, వ్యాపార ప్రక్రియలు, కార్పొరేట్ పనితీరుపై ప్రత్యక్ష అవగాహన లభించింది. జి.టి.ఎన్ ఇండస్ట్రీస్ లిమిటెడ్, ఐదు దశాబ్దాలకు పైగా ప్రపంచ మార్కెట్ల నుంచి ఉత్తమమైన సహజ పత్తి దారాన్ని ఎంపిక చేసి, దానిని విలువ జోడిత ఉత్పత్తులుగా మారుస్తూ వస్తున్న సంస్థ. హై-ఎండ్ ఫైన్ కౌంట్ గ్రే యార్న్స్, గ్యాస్డ్ యార్న్స్, ఆర్గానిక్ యార్న్స్, మెర్సరైజ్డ్, డైడ్ యార్న్స్తో పాటు నిట్టెడ్ ఫ్యాబ్రిక్స్, లైఫ్స్టైల్ గార్మెంట్స్ వంటి ఉత్పత్తులను సంస్థ తయారు చేస్తోంది. కార్పొరేట్ కామర్స్ కాలేజ్ "లెర్న్ అకౌంటింగ్, లివ్ కార్పొరేట్" అనే ప్రత్యేక అభ్యాస తత్వంతో పనిచేస్తోంది. 60 శాతం ప్రాక్టికల్ లెర్నింగ్, 40 శాతం థియరీ జ్ఞానంతో రూపొందించిన పాఠ్య ప్రణాళిక ద్వారా విద్యార్థులను 100 శాతం ఉద్యోగ సిద్ధులుగా తీర్చిదిద్దడం సంస్థ లక్ష్యం. సంప్రదాయ విద్యకు కార్పొరేట్ అవసరాలకు మధ్య ఉన్న అంతరాన్ని ఈ పరిశ్రమ-ఆధారిత విధానం తగ్గిస్తోంది. ఈ విజిట్ను ఫ్యాకల్టీ సభ్యులు సి.ఏ. అజయ్ వేముల, లక్ష్మీ మూర్తి ఆధ్వర్యంలో నిర్వహించారు. ప్రిన్సిపాల్ సాయి చరణ్ శ్రీవాస్తవ కూడా కార్యక్రమానికి హాజరై, విద్యార్థులతో కలిసి పరిశీలనాత్మక అభ్యాసంలో పాల్గొన్నారు. సందర్శనలో భాగంగా విద్యార్థులకు తయారీ ప్రక్రియలు, నాణ్యత నియంత్రణ పద్ధతులు, సరఫరా గొలుసు నిర్వహణ, అలాగే ఆపరేషనల్ సామర్థ్యాన్ని పెంచడంలో సాంకేతికత పాత్ర గురించి వివరించారు. పరిశ్రమ నిపుణులతో జరిగిన పరస్పర చర్చలు విద్యార్థులకు విలువైన అనుభవాన్ని అందించాయి. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ సాయి చరణ్ శ్రీవాస్తవ మాట్లాడుతూ, తరగతి గది అభ్యాసం మరియు పరిశ్రమ అవసరాల మధ్య ఉన్న అంతరాన్ని తగ్గించడంలో ఇలాంటి పరిశ్రమ సందర్శనలు ఎంతో కీలకమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన అధ్యాపక బృందాన్ని, సహకరించిన జి.టి.ఎన్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ యాజమాన్యాన్ని ఆయన అభినందించారు. ఈ సందర్శన సానుకూల వాతావరణంలో ముగిసింది. విద్యార్థుల్లో ప్రేరణను కలిగించి, భవిష్యత్తు వృత్తిపరమైన సవాళ్లకు మరింత సిద్ధంగా తయారు చేసింది.

# వేసవి కాలం.. మీ చేతిలో అమూల్యమైన కాలం




ప్రతి సంవత్సరం వచ్చే వేసవి కాలం కేవలం ఎండలు, సెలవులు మాత్రమే కాదు, జీవితాన్ని మరింత ఉపయోగకరంగా మలచుకునే ఒక గొప్ప అవకాశం. ముఖ్యంగా విద్యార్థులు, చిన్నారులు, పెద్దలు అందరికీ వేసవి కాలం విశ్రాంతి, వినోదం, విజ్ఞానం, వ్యక్తిత్వ వికాసానికి అనువైన సమయంగా మారుతుంది. ఈ సమయాన్ని ఎలా వినియోగించుకుంటామన్నది భవిష్యత్తుపై సానుకూల ప్రభావం చూపుతుంది. చిన్నారుల విషయానికి వస్తే, వేసవి సెలవులు చదువుల ఒత్తిడి నుంచి ఉపశమనం కలిగిస్తాయి. అయితే ఈ సమయాన్ని కేవలం ఆటలకే పరిమితం చేయకుండా, సృజనాత్మకతను పెంపొందించే కార్యక్రమాలకు ఉపయోగిస్తే ఎంతో మేలు జరుగుతుంది. చిత్రలేఖనం, సంగీతం, నృత్యం, కథల పఠనం, గ్రంథాలయ సందర్శనలు, యోగా, ఈత, క్రీడలు వంటి అనేక కార్యక్రమాలు పిల్లలలో కొత్త నైపుణ్యాలను పెంచుతాయి. అదేవిధంగా పిల్లలు ఇతరులతో కలిసి గడపడం ద్వారా సామాజిక విలువలు, క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం కూడా పెరుగుతాయి. విద్యార్థులకు వేసవి కాలం మరింత విలువైనది. భవిష్యత్తు లక్ష్యాలకు అనుగుణంగా కంప్యూటర్ శిక్షణ, భాషా అభ్యాసం, వ్యక్తిత్వ వికాస శిబిరాలు, సాంస్కృతిక కార్యక్రమాలు వంటి అవకాశాలను వినియోగించుకోవచ్చు. విహారయాత్రలు, చారిత్రక ప్రదేశాల సందర్శనలు, ప్రకృతి పరిచయాలు విద్యార్థులకు పుస్తకాలకంటే ఎక్కువ అనుభవజ్ఞానాన్ని అందిస్తాయి. ఈ కాలంలో నేర్చుకున్న విషయాలు విద్యార్థుల భవిష్యత్తుకు బలమైన పునాది వేస్తాయి. పెద్దలకు కూడా వేసవి కాలం కుటుంబబంధాలను బలపరచడానికి, మానసిక ప్రశాంతత పొందడానికి ఒక మంచి సమయం. కుటుంబ సభ్యులతో కలిసి సమయం గడపడం, విహారయాత్రలు చేయడం, ఆధ్యాత్మిక ప్రదేశాలు సందర్శించడం, పుస్తక పఠనం, ఆరోగ్యంపై దృష్టి పెట్టడం వంటి అనేక సరికొత్త మంచి పనులకు ఈ సమయాన్ని వినియోగించుకోవచ్చు. సమాజ సేవా కార్యక్రమాలలో పాల్గొనడం ద్వారా సమాజానికి సేవ చేయడమే కాకుండా, మనసుకు తృప్తి కూడా లభిస్తుంది. మొత్తానికి వేసవి కాలం అంటే కేవలం వేడి కాలం కాదు, సమయాన్ని విలువైనదిగా మార్చుకునే అవకాశాల సమాహారం వేసవి కాలం, విశ్రాంతితో పాటు వినోదం, విజ్ఞానం, వ్యక్తిత్వ వికాసం, కుటుంబ అనుబంధాలు ఇవన్నీ వేసవిలోనే సాధ్యమవుతాయి. ప్రతి ఒక్కరూ తమ సమయాన్ని సద్వినియోగం చేసుకుంటే వేసవి కాలం జీవితాన్ని మరింత సార్థకం చేసే కాలంగా మారుతుంది. వేసవి కాలం మీ చేతిలో ఉంది, వృథా చేయకుండా, నిర్లక్ష్యం చేయకుండా ప్రతి రోజును ఉపయోగకరంగా మార్చుకుంటే జీవితంలో గొప్ప మార్పులు సాధించవచ్చు.



**డాక్టర్. వై. సంజీవ కుమార్,**
**ఫౌండర్ అండ్ ప్రెసిడెంట్, స్కై ఫౌండేషన్**
**9393613555, 9493613555**

# ఉపాధి హామీలో కూలీలు రెండుసార్లు హాజరు రద్దుచేయాలి

**14వారాల డబ్బులు వెంటనే ప్రభుత్వం విడుదల చేయాలి**

**రైతు సంఘం, సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఆర్. మహిపాల్ డిమాండ్**



**బంట్వారం మే 5 (జనంసాక్షి) :** కేంద్రం ప్రభుత్వం ఉపాధి హామీ పథకంలో భాగంగా ఉపాధి కూలీలు పనిలో రెండు సార్లు హాజరు, రెండు సార్లు ఫోటో తీసుకోవడం వంటి నిబంధనను వెంటనే రద్దు చేయాలనీ రైతు సంఘం, సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఆర్.మహిపాల్ అన్నారు. బంట్వారం మండల పరిధిలోని తొర్మామిడి, బస్వాపూర్ గ్రామాల్లోని ఉపాధి హామీ కూలీలతో మాట్లాడి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆర్. మహిపాల్ మాట్లాడుతూ ఉపాధి హామీలో కొత్త జాబ్ కార్డులు ఇవ్వాలని అన్నారు. కూలీలకు పని ప్రదేశంలో ఉపాధి కూలీలకు ఓఆర్ఎస్ ప్యాకెట్లు ఇవ్వాలన్నారు. పని ప్రదేశంలో అధిక ఎండలకు టెంట్ సౌకర్యం, మెడికల్ కిట్లు ఏర్పాటు చేయాలన్నారు. రోజు కూలి రూ.307 నుంచి రూ. 600లకు పెంచాలన్నారు. పనిదినాలు 200 రోజులు కల్పించాలన్నారు. పనిలో ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలన్నారు. ఉపాధి హామీ పనులు పేదలకు దక్కకుండా చేస్తూ, కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం రోజుకు రెండుసార్లు ఫోటో దిగడం రద్దు చేయాలన్నారు. అంతేకాకుండా రోజు 4 గంటలు ఫోటోల కోసం కూలీల సమయం వృథా అవుతుందన్నారు. కేంద్రం లోని బీజేపీ ప్రభుత్వం ఉపాధిని నిర్వీర్యం చేయడానికి వీబీజీఆర్ ఏఎంజీ అమలు చేస్తుందన్నారు. ఇప్పటికైనా ఈ ఫోటో విధానాన్ని వెంటనే రద్దు చేయాలని తెలిపారు. కేంద్రంలోని బీజేపీ, రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం రైతు కూలీలకు వ్యతిరేక విధానాలు వెంటనే రద్దు చేయాలన్నారు. పాత పద్ధతిలో రోజు పనులు చేయాలని, రోజు కూలి రూ.600 పెంచి అమలు చేయాలన్నారు. లేనియెడల గ్రామం, మండల జిల్లాలో రైతు కూలీ పోరాటాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఆర్.మహిపాల్, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు నర్సింలు, బి. లక్ష్మన్, మంత్రి లక్ష్మయ్య, రవి వెంకట లక్ష్మి, లలిత, అంజయ్య, నర్సింహారెడ్డి, శ్రీకాంత్, అనిల్, ప్రవీణ్, ప్రదీప్, పెంతమ్మ, అనుమయ్య, జనార్దన్, పరిశీదం శ్రీను, నర్సింహులు, పెంటయ్య పాల్గొన్నారు.

# తామర ద కోర్టు యార్డు.. ఘనంగా ప్రారంభం



మొయినాబాద్ (జనంసాక్షి) : మండల పరిధిలోని కనకమామిడి రెవెన్యూ పరిధిలో గల సమీపంలో తామర ద కోర్ట్ యార్డు లగడపాటి రాజగోపాల్ అత్యంత సన్నిహితుడు ఎమ్మార్ వరప్రసాద్ ఏర్పాటు చేసుకున్న తామర రికార్ట్ ప్రారంభోత్సవంలో లగడపాటి రాజగోపాల్ ఆయన సతీమణి జానకి పాల్గొని వారి చేతుల మీదుగా ప్రారంభించారు ఈ సందర్భంగా వరప్రసాద్ను అభినందించారు ఈ కార్యక్రమంలో సినీ రాజకీయ ప్రముఖులు మెగా ప్రొడ్యూసర్ లగడపాటి శ్రీధర్ సినీనటి సన గజల్ శ్రీనివాస్ కమల్ రాజ్ వనిత రెడ్డి తో పాటు తారాగణం పాల్గొని అభినందించారు దీంతో తామర ద కోర్ట్ యార్డ్ ప్రముఖులతో సందడిగా ఏర్పడింది.